

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 213 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం, 03, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ధర్మం పేరిట దాడులు





నీతిమాలిన రాజకీయాలకు తెరలేపుతున్న ప్రభుత్వాలు

తెలంగాణను అంతం చేసే వరకు
ఆంధ్ర పాలకులు నిద్రపోయేలా లేరు

రాజకీయ సవాళ్లు ప్రతి సవాళ్లలో నీతి తప్పిందెవరు

రాజకీయ దుమారం రేపుతున్న రాజకీయ చాలెంజులు

అవినీతి లెక్కలు తేల్చండంటూ ఒకరు

అప్పుల లెక్కలు తేల్చండంటూ అంటూ మరొకరు

రాష్టంలో పెరిగిపోతున్న అక్రమ అరెస్టులు

రాజకీయ నాయకుల బూతులకు హద్దులు లేకుండా పోతున్నాయి

ముఖ్యమంత్రికి ఎన్ని మంత్రి పదవులు ఉండాలి

రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్నది ఎవరు

పరాయివానీ చేతిలో బలవుతున్న తెలంగాణ

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి లెక్కలకు హద్దులు లేవు

తెలంగాణలో దుమారం రేగిన ప్రభుత్వ ప్రతిపక్ష సవాళ్లు

డాక్టర్ బరిగెల శివ






**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజాస్వామ్యవాదుల గొంతునొక్కడం కోసం ప్రభుత్వాలు తీవ్రంగా అత్రుత పడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.రాష్ట్ర ప్రజల హక్కులను రక్షించాల్సిన ప్రభుత్వాలు ప్రజల హక్కులను కాలరాస్తూ అక్రమ నిర్బంధాలతో అక్రమ అరెస్టులతో చెలరేగిపోతున్నారని గుర్తు చేశారు.రాజకీయ నాయకులు ఎన్ని బూతులు మాట్లాడిన వాళ్లకు శిక్షలు ఉండవు అనేది తెలుగు రాష్ట్రాల్లో స్పష్టమైపోయిందన్నారు.ప్రజా సంక్షేమం కొరకు పనిచేస్తామని ఎన్నికల్లో గెలుస్తున్న రాజకీయ నాయకులు అందరూ ప్రజలను మోసగిస్తూ ప్రజా సొమ్మును ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరుస్తున్న తీరుపట్ల ప్రజాస్వామ్యవాదులు ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నిస్తున్న సందర్భంలో వాళ్లపై దౌర్జన్యపు కేసులు కాడుతున్న ప్రభుత్వాలు పోలీసు వ్యవస్థను ప్రజాస్వామ్యవాదులపైకి ప్రతిపక్ష నేతల పైకి ఉసుగోల్పుతూ ప్రభుత్వ అధికార విధులను పూర్తిగా దుర్వినియోగ పరుస్తున్నారని గుర్తు చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న ప్రభుత్వాలను ప్రజలు గాని ప్రజాస్వామ్యవాదులు గాని ప్రతిపక్ష రాజకీయ నేతలు గాని ఎందుకు ప్రశ్నిస్తారు అంటూ గుర్తు చేస్తూనే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను రాజకీయ వ్యతిరేక విధానాలను ఆయా పార్టీలు అనుసరిస్తూ అమలుపరుస్తున్నందునే ప్రతిపక్ష నేతలు పెద్ద ఎత్తున విమర్శిస్తూ ప్రజల తరఫున నిలబడుతున్నారని తెలిపారు.జూన్ రెండవ తారీకు 2024 సంవత్సరంతో రాష్ట్ర విభజన చట్టం పూర్తి కాబడిందని ఉమ్మడి రాష్ట్రానికి హైదరాబాద్ ప్రాంతం ఉమ్మడి రాజధానిగా ఉంటూ 2024 సంవత్సరంతో కాలం చెల్లుబాటు అయినప్పటికిని ఆంధ్ర ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు తెలంగాణ ప్రజలను తెలంగాణ ప్రజాస్వామ్య వాదులను తెలంగాణ రాజకీయ నాయకులను విపరీతమైన హింసలకు గురి చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ప్రజల

- మిగతా 2లో..



## ఉపాధ్యాయులకు కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజనం

**రాష్ట్ర మంత్రిమండలి కీలక నిర్ణయాలు**
**టిమ్స్‌లో 6,278 పోస్టులకు ఆమోదం, మూసీ ప్రాజెక్టుకు రూ.7,345 కోట్లు**

హైద్రాబాద్, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికి కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని

- మిగతా 2లో..



## తిరుచ్చి ఉప ఎన్నికపై వీడని ఉత్కంఠ

**పోటీ నుంచి తప్పకున్న లారెన్స్**
**నటి త్రిష పోటీ చేస్తారంటూ ప్రచారం**



7

## బోడుప్పల్‌లో భూపోరాటానికి దిగిన కవిత

అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు




2

## రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత

కాంగ్రెస్, బిఆర్ఎస్ సవాళ్ల పర్వం

తెలంగాణ భవన్ వద్ద హరీష్ తదితరుల అరెస్ట

గన్‌పార్క్ వద్ద చర్చకు సిద్దం అంటూ మంత్రుల బైఠాయింపు



7

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ధర్మం పేరిట దాడులు

మొదటి పేజీ తరువాయి

జీవితాలతో చెలగాటలాడే రాజకీయ నాయకులను ఎక్కడికక్కడే నిలదీస్తూ రాజకీయ పాలనలో అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల పట్ల స్పష్టంగా సమాధానం చెప్పే వరకు వదిలిపెట్టకుండా వాళ్ళ కొనసాగిస్తున్న పోరాటాలలో భాగంగా రాజకీయ వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయి ఉద్యమాలతో కూడిన నిరసనలు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో జీవిస్తున్న ప్రజల పట్ల తెలంగాణలో ప్రజల పక్షాన నిలబడుతున్న ప్రజాస్వామ్య వాదుల పట్ల ఆంధ్ర పాలకులు హైదరాబాద్ నడి సెంటర్ లోనికి వచ్చి తెలంగాణ ఎవరి అబ్బా సొత్తు కాదని తెలంగాణ ఎవరి జాగిరి కాదని, ఎవరి అయ్యా జాగిరి కాదంటూ మాట్లాడినప్పుడు తెలంగాణ రాజకీయ నాయకుల పౌరుషం ఎక్కడికి పోయిందని కనీసం రాజకీయపరంగా విమర్శించలేని దుర్మార్గపు ఎత్తిపొడుపునకు విలువనివ్వడం వికారంగా ఉందన్నారు.ఒకరిద్దరు మంత్రులు మినహాయిస్తే మిగతా వాళ్ళు ఆంధ్ర పాలకుల కొమ్ము కాస్తున్నారని తెలంగాణ ప్రజలు ఎప్పుడో , రాజకీయ స్వార్థాన్ని ఇటు తెలంగాణ అటు ఆంధ్రాలో పెట్టుబడులతో కూడిన ఉన్నత స్థాయి కాంట్రాక్టు వ్యాపారాలను నడిపించుకోవడం కోసం తెలంగాణ ఆత్మగౌరాన్ని తాకట్టు పెట్టే కుట్రలు జరుగుతున్నాయని హెచ్చరించారు.రాజకీయ నాయకులు ప్రజలను గాని జర్నలిస్టులను గాని ప్రజాస్వామ్య వాదులను గాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ అణిచివేస్తూ, ప్రజాసేవను అడుగుతున్న సందర్భంలో కేసులు పెట్టిస్తూ వేధిస్తున్న సందర్భాలు లక్షలలో కలవన్నారు.

### అణిచివేతకు అర్హులు ఎవరు..

తెలంగాణ ప్రజలను మోసగిస్తూ వ్యాపారాలు చేస్తున్న అక్రమ వ్యాపారస్తులను అరెస్టు చేయాల్సిన పోలీస్ అధికారులు సామాన్య ప్రజలను సామాన్య ఉద్యమకారులను సామాన్య ప్రజాస్వామ్య వాదులను ఎక్కడ అక్కడికి అణిచివేసే కుట్రలు చేస్తున్నారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు.బ్యాంకులలో వేల కోట్ల రూపాయల రుణాలు పొందుకుంటూ వాటిని పంగనామాలు పెడుతుండడమే కాకుండా కాంట్రాక్ట్ పనుల రూపంలో తెలంగాణ సొమ్మును విపరీతంగా మింగేస్తూ అవినీతికి పాల్పడుతున్న వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాల్సిన పోలీసులు వాళ్ల వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం ఏ విధంగా అర్థం చేసుకోవాల్సి ఉంటుందో పోలీసు ఉన్నతాధికారులు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడి భూకబ్జాలతో రెచ్చిపోతున్న భూకబ్జాదారులను అలింగనం చేసుకుంటూ పెంచి పోషిస్తున్న రాజకీయ నాయకులను ప్రభుత్వ అధికారులను శిక్షించాల్సిన పోలీసులు అటువైపు కనీసపు చర్యలు చేపట్టలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళా పోలీస్ అధికారులే కట్టుదిట్టమైన విధులు నిర్వహిస్తున్నారని సామాన్యుల పక్షాన గాని ప్రజల పక్షాన గాని ప్రజాస్వామ్య వాదుల పక్షాన నిలబడడానికి ఎక్కడా వెనకాడడం లేదని ప్రజల ప్రాణాలకు మహిళల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్నది మహిళా పోలీస్ ఉన్నత అధికారులేనంటు కితాభిచ్చారు.ప్రభుత్వ వ్యవస్థలలో మహిళలను అవమానపరుస్తూ మహిళలను హీనంగా చూస్తూ మహిళల పట్ల అసభ్యకరమైన దుష్క్రియలకు పాల్పడుతున్న అధికారులను వ్యక్తులను తీవ్రంగా శిక్షించాల్సిన ప్రభుత్వం ఉద్యమాలు చేస్తున్న విద్యార్థులను, ప్రభుత్వాలను ఉద్యోగాలు కల్పించండి అంటూ సూటిగా నిలదీస్తూ జీవితాలు త్యాగం చేసుకుంటున్నా నిరుద్యోగ యువకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ ఎక్కడికి అక్కడే నిర్బంధిస్తూ కఠినంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాల ఒంటెద్దు పోకడలు నశించాలన్నారు.ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అన్ని రకాల ఉద్యోగాలు కల్పిస్తున్నామంటూ నిరుద్యోగులకు సవాళ్లు విసుగుతుండగా నిరుద్యోగులు అంతా ఏకమై తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులను క్షేత్రస్థాయిలో మోసగిస్తుందని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన సుమారు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇస్తూనే పోరాటం చేస్తున్న నిరుద్యోగులను ఎక్కడికి అక్కడ అణిచివేస్తూ ఆంధ్ర పాలకుల కన్నా తెలంగాణ ప్రాంతాన్ని హీనమైన స్థితిలోనికి నెట్టి వేస్తున్నారన్నారని నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నట్లుగా గుర్తు చేశారు. విద్యాశాఖలో విపరీతమైన దోపిడీ జరుగుతుందని ప్రతి విద్యా సంస్థలో అల్మనాక్ పేరుమీద కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని అదే సందర్భంలో పూర్వ విద్యార్థులు ఆయా విద్యాసంస్థలకు విశ్వవిద్యాలయాల అభివృద్ధి కొరకు లెక్కలేనంత నిధులు డొనేషన్స్ రూపంలో ఇస్తుండగా వాటికి యూనివర్సిటీలతో సంబంధం లేకుండా కోట్ల రూపాయలను మింగేస్తున్నారని అలాంటి వాళ్లను కఠినంగా శిక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల చేతిలోనే విద్యాసంస్థల పగ్గాలను పెట్టి విద్యార్థుల జీవితాలతో తమాషాలు ఆడుతున్నారని హెచ్చరించారు.ప్రతి విశ్వవిద్యాలయంలో అనధికార హోదాలో అధికారికంగా ఆర్ఎస్ఎస్ సమావేశాలు నిర్వహించబడుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాల్సింది పోయి ప్రతి విశ్వవిద్యాలయంలో మహిళలను వేధించే అధ్యాపకులను,ఒకరిద్దరూ అధికారులను ఆర్ఎస్ఎస్ సంస్థల ఇన్చార్జిలుగా పెట్టుకొని బహిరంగంగా ఆర్ఎస్ఎస్ సమావేశాలు నిర్వహిస్తున్నారని వాటికి కారకులైన వ్యక్తులను అధ్యాపకులను అధికారులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంటుందన్నారు.సామాన్య ప్రజలను సాధారణ ప్రజాస్వామ్య వాదులను ప్రభుత్వాల ఆగడాలను ప్రశ్నిస్తున్న వ్యక్తులను కిరాతకంగా అరెస్టు చేస్తున్న ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలకు దారులు వేస్తున్న అకామ మేధావులను,అక్రమంగా వ్యాపారాలు చేస్తూ ప్రజల సొమ్మును దోచుకుంటున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవడంలో మినహాయింపు కల్పిస్తున్నారు అంటూ సూటిగా నిలదీశారు.మహిళలను కిరాతకంగా వేధించే వ్యక్తులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే ఆస్కారం ఉందా అంటూ సూటిగా నిలదీశారు.ప్రజలను పనిగట్టుకొని వేధిస్తే ప్రభుత్వానికి ప్రజలు ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలు కూడా కావలసిన మార్గదర్శకాలను ఏర్పాటు చేసుకుంటున్నారని సంగతిని మర్చిపోవద్దన్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఇరువర్గాల ప్రభుత్వాలు తెలుగు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో మర్చిపోయి వ్యక్తిగతమైన ఆలోచనలను ప్రజాభివృద్ధిగా చూపెట్టే క్రమంలో రాజకీయ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అలాంటి వాళ్లను ప్రజాస్వామ్యవాదులు,తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో క్షమించరన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.

### రాజకీయ వైరుధ్యంతో ఎవరికి మేలు..

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడుతూ పోరాటాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులలో బీఆర్ఎస్ పార్టీ తరపున కేటీఆర్ హరీష్ రావు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ ఆగడాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ నిజ వాస్తవాలను తెలంగాణ ప్రజలకు తెలియజేసే క్రమంలో సాంకేతికపరమైన పోరాటాలు చేస్తున్నారని వాళ్లపై తెలంగాణ ప్రజలకు అపారమైన నమ్మకం ఏర్పడుతుందని ప్రస్తుత దినాల్లో తెలంగాణ ప్రజలు వాళ్లపై పెంచుకుంటున్న నమ్మకాలు బలపరుస్తున్నట్లుగా ఉన్నాయన్నారు.గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను విడమరచిందనే ఒకే ఒక్క నెపంతో 30 లక్షల మంది నిరుద్యోగులు టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసిన సంగతిని బీఆర్ఎస్ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో పసిగట్టి అలాంటి పొరపాట్లు మళ్లీ జరగనివ్వబోమని పదేపదే నిరుద్యోగులతో పాటు తెలంగాణ ప్రజలకు హామీలు కల్పిస్తుండగా ప్రస్తుత పాలన కన్నా గత పాలనలోనే కాస్తంత మెరుగ్గా ఉండేదని తెలంగాణ ప్రజలు భావిస్తున్నట్లుగా ఉందన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ పార్టీకి పార్టీ నేత కేటీఆర్ కు సవాల్ విసిరగా బీఆర్ఎస్ పార్టీ తరపున హరీష్ రావు,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ మంత్రి సవాల్ స్వీకరిస్తూ పిలుపునిచ్చిన సమయానికి ఏకంగా గాంధీభవన్ చేరుకోగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వేడి ఒక్కసారిగా ఉప్పొంగిందని గుర్తుచేశారు.కాంగ్రెస్ నేతల సవాల్ స్వీకరించి ముందుకు వచ్చిన బీఆర్ఎస్ నేతలకు సమాధానం చెప్పకుండా ముఖం చాటేసిన కాంగ్రెస్ నేతలను చూసి తెలంగాణవాదులు కాంగ్రెస్ నేతల సవాల్లలో స్పష్టత లేదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు.పైగా బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం అర్థంపర్థం లేని రాజకీయ బలవంతపు దాడిలాగా భావించాల్సి ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా పలు మంత్రు పదవులను తన వద్ద పెట్టుకొని తెలంగాణ ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నప్పటికిని పలు మంత్రి పదవులలో తనే కొనసాగుతూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నీరు దారుస్తున్నారని ప్రతిపక్షాల నేతలు హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తులు ఎంతటి దుర్మార్గపు పనులు చేసిన వాళ్లకు మినహాయింపు కల్పిస్తూ ప్రభుత్వానికి పడని వ్యక్తులు ఎంతటి నిజాయితీగా బతికిన వెంటాడి వెంటాడి వేధిస్తూ రాజకీయ కక్ష సాధింపులను బలపరచుకుంటున్నారని తెలుపుతూనే పైగా ప్రభుత్వం తలుచుకుంటే, ప్రభుత్వం చర్యలు చేపడితే పరిస్థితులు ఆంధ్రా లాగా ఉంటాయంటూ ఉదహరించే స్థాయికి రాజకీయ బెదిరింపులు రాజకీయ ఎత్తుగడలు రాజకీయ అణిచివేతలు రాజకీయ కుట్రలు రాజకీయ కక్షలు రాజకీయ అక్రమ కేసులు రాజకీయ వేధింపులు నిరంతర ప్రక్రియ లాగా కొనసాగిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ శాఖకు పూర్తిస్థాయి మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఉంటుండగా మున్సిపల్ శాఖ భ్రష్టు పడిపోతున్నట్లుగా అక్రమ బిల్డింగ్లతో అక్రమ అనుమతులతో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖలు రెచ్చిపోతున్నాయని అన్నారు.హోం శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్ర శాంతి భద్రతలను రక్షించాల్సిన హోదాలో ఉండి ఆంధ్ర పోలీసులు పలుమార్లు హైదరాబాదులో చొరబడి తెలంగాణ పోలీస్ శాఖకు సంబంధం లేకుండా అక్రమంగా అరెస్టులు అక్రమంగా కేసులు పెడుతుంటే ఆంధ్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నట్లుగా హోంశాఖ విధులను దుర్వినియోగపరుస్తున్నట్లుగా తెలంగాణ ప్రజలు క్షేత్రస్థాయిలో విమర్శిస్తున్నారన్నారు.విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న విద్యా దోపిడిని నియంత్రించకుండా అవినీతి అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా పలు విశ్వవిద్యాలయాల్లో పలు ప్రధాన విద్యాసంస్థలలో రెచ్చిపోతున్న అవినీతిపరులను అక్రమార్కులను ఆర్ఎస్ఎస్ అధ్యక్షులను వాళ్ల దుర్మార్గపు క్రియలను నియంత్రించడంలో విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమవుతున్నారని విద్యార్థి నిరుద్యోగ మేధావులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా దోపిడీ ప్రైవేట్ ఫీజుల దోపిడీ విచ్చలవిడిగా పెరిగిపోవడాన్ని నియంత్రించకపోవడం విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమవుతున్నట్లుగా ఉందన్నారు.తెలంగాణ పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని విద్యార్థుల జీవితాలను అభివృద్ధి పదం వైపు మెరుగుపరచడంలో ప్రభుత్వ ఆర్థిక నిధులు తగిన విధంగా సహాయ పడటంలేదనేది నిరుద్యోగులు తెలంగాణ విద్యార్థులు ఎప్పుడో గుర్తించారని దాని మూలాన్నే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతూ ప్రభుత్వం మీద వ్యతిరేకతను కనపరుస్తున్నారని 30 లక్షల మంది తెలంగాణ నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో విఫలమవుతుండడంతోపాటు విద్యా వ్యవస్థలను విద్యాసంస్థలను నిర్వీర్య పరుస్తున్నారని దానికి ప్రధాన కారణం రాష్ట్రవ్యాప్తంగా ప్రతీవిద్య సంస్థలో అధికార హోదాలో జరుగుతున్న అవినీతిపై లెక్కలను మాయం చేస్తూ అనధికార హోదాలో అవినీతికి పాల్పడుతున్న లెక్కలేనంత సొమ్మును ఎవరు ఎటుదారి మళ్లిస్తున్నారో ఎవరు ఎలా లబ్ధి పొందుతున్నారో ఎవరు ఎవరి ఖాతాల్లోనికి అవినీతి సొమ్మును తర్జుమా తర్జుమా చేసుకుంటున్నారో లేక్కాపత్రాలు లేకుండా పోతున్నాయని పూర్తిస్థాయిలో విమర్శించారు.ప్రజాస్వామ్యవాదులను రక్షించుకోలేకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగక తప్పదని హెచ్చరించారు.అవినీతి అక్రమార్కులను కఠినంగా శిక్షించకపోతే తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాలు నిర్వీర్యం కాక మానదని గుర్తు చేశారు.రాజకీయ వైరుధ్యాలు రాజకీయ పరిపాలనలపై సవాళ్ళను ప్రతి సవాళ్లను రాజకీయ నాయకుల నిజా నిజాలను వెలుగులోనికి తీసుకువచ్చే అంశం పరిధి వరకే పరిగణించాల్సి ఉంటుందని వాటి వల్ల తెలంగాణ ప్రజలకు గాని తెలంగాణ అభివృద్ధికి గాని ఏ విధమైన సంబంధం లేదని సూటిగా తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం నశించిపోతుందని ప్రజాస్వామ్య వాదం నిర్బంధించబడుతుందని ప్రజల హక్కులు కాలరాయపడుతున్నాయని అవినీతి అక్రమార్కులు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారన్నది మాత్రం తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్న మాటగా చెప్పక తప్పదన్నారు.

## ఉపాధ్యాయులకు కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజనం

మొదటి పేజీ తరువాయి




కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు లక్షా 50 వేల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బంది ప్రయోజనం పొందనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్‌జీ పథకంపై కూడా మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. రాష్ట్రాలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొంటూ, ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కేబినెట్ నిర్ణయించింది. నిరుపేదల హక్కులకు భంగం కలిగించే విధంగా ఈ పథకం ఉందని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదని మంత్రులు పేర్కొన్నారు. అయితే ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్రంలో కూడా ఆ పథకాన్ని అమలు చేయాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికను కేబినెట్ సమావేశంలో విస్తృతంగా పరిశీలించినట్లు తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాకు వివరించారు. ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కొత్తగా ప్రారంభమవుతున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. సనత్‌నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది నియామకానికి మొత్తం 6,278 పోస్టులను మంజూరు చేసింది. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయడంతో పాటు, ఇక్కడ అందించే వైద్య సేవలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్‌ఓసీలు జారీ చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తొలి దశలో గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ పనుల కోసం రూ.7,345 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు మంత్రులు వెల్లడించారు.

## గంజాయి స్మగ్లర్ల కొత్త ఎత్తులు

**స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లలో గంజాయి**
**హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్‌లో గుర్తింపు**
**వివరాలు వెల్లడించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్**

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్):**

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ నగర్, గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని.. హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్సిళ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు, గుడిమల్కాపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. పార్సిళ్లలో మందులు ఉన్నట్లు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి పోస్టల్ అధికారులను మోసగిస్తున్నారని.. ఇస్రీ బజార్, ఫుస్రో పోస్టాఫీసుల నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లు బుక్ చేసినట్లు గుర్తించామన్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఆర్డర్లు తీసుకుని జఖఎ ద్వారా నగదు లావాదేవీలు జరిగేవన్నారు. రోజుకు 80 -100 ఆర్డర్లు వస్తుండగా.. అందులో 8 నుంచి 10 వరకు స్పీడ్ పోస్ట్ పార్సిళ్ల ద్వారా గంజాయి పంపిణీ చేస్తున్నారన్నారు. ఒక్కో పార్సిల్‌లో 50 - 250 గ్రాముల గంజాయి ఉంచుతూ డెలివరీ చేస్తున్నారని.. ఒక్కో ప్యాకెట్ రూ.1,500 నుంచి రూ.8,000 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు రూ.1 లక్ష ఆదాయం లభించగా.. నెలకు రూ.30 లక్షల నుంచి రూ.35 లక్షలు, ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ ఉందన్నారు. సరఫరాదారులు, కస్టమర్స్ మధ్య కోడ్స్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ జరుగుతుందని తెలిపారు. వాట్సాప్‌లో వివిధ కోడ్స్ ద్వారా కస్టమర్స్ గంజాయి ఆర్డర్ చేస్తున్నారని అన్నారు. వచ్చిన డబ్బుతో నిందితులు బంగారం, లగ్జరీ వాహనాలు కొనుగోలు చేశారని సీపీ వెల్లడించారు. నిందితులు పలు బ్యాంక్ ఖాతాలు, ఐడీలతో మనీలాండరింగ్ చేసినట్లు గుర్తించామన్నారు.




## తెలంగాణకు కాంస్య పతకం సాధించిన ఎండీ అమ్రిన్‌కు ఘన సన్మానం

**ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభినందనలు**

**ఎల్కతుర్తి, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రానికి బాక్సింగ్‌లో కాంస్య పతకం సాధించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేసిన ప్రతిభావంతురాలు ఎండీ అమ్రిన్‌కు ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ శాలువా కప్పి అమ్రిన్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎండీ అమ్రిన్ సాధించిన కాంస్య పతకం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఎల్కతుర్తి మండలానికి కూడా గర్వకారణమని అన్నారు. క్రీడల పట్ల ఆమె చూపిన అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదల నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా అంతర్జాతీయ స్థాయికి చేరుకునే ప్రతిభ ఎంతో ఉందని, అలాంటి క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. భవిష్యత్తులో ఎండీ అమ్రిన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణతో పాటు భారత దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో యువత రాణించేందుకు ఇలాంటి విజయాలు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈర భీమ్‌రాజ్, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు యువరాజు, కోరే పున్నం చెందర్, ప్రదీప్, సమీర్, నితిన్, ప్రభాస్, అనుదీప్, బన్నీ, అభిషేక్, దయాకర్, అక్షయ్ తదితరులు పాల్గొని ఎండీ అమ్రిన్‌కు అభినందనలు తెలియజేసి ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# నిద్రలో ఉన్న భర్త చెవిలో విషం పోసిన భార్య

**రుణభారం నుంచి తప్పించుకోవాలనే కుట్ర!**

**తంజావూరు(జై భీమ్ న్యూస్) జూలై 2:**

తమిళనాడులో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. భర్త మరణిస్తే రుణదాతల ఒత్తిళ్ల నుంచి బయటపడవచ్చని భావించిన ఓ మహిళ, తన సొంత భర్తనే హత్య చేయడానికి పథకం వేసిన సంఘటన తంజావూరు జిల్లాలో సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో భార్యతో పాటు ఆమె సోదరుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తంజావూరు జిల్లా తిరువిడైమరుదూర్ తాలూకా పుళు దికుడి గ్రామానికి చెందిన రవిచంద్రన్ (54), ఉమారాణి (48) దంపతులు. వీరికి ఒక కుమారుడు విదేశంలో ఉద్యోగం చేస్తుండగా, కుమార్తెకు వివాహమైంది. ఇటీవల కొత్త ఇల్లు నిర్మించేందుకు రవిచంద్రన్ వివిధ వ్యక్తులు, సంఘాల నుంచి సుమారు రూ.10 లక్షల రుణం తీసుకున్నాడు. రుణం చెల్లించలేకపోవడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్త చనిపోతే రుణభారం నుంచి విముక్తి లభిస్తుందని భావించిన ఉమారాణి, తన సోదరుడు జ్ఞానశేఖరన్ (35)తో కలిసి హత్యకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి రవిచంద్రన్ గాఢనిద్రలో ఉండగా, అతని చెవిలో విషపదార్థం పోసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అస్వస్థతకు గురైన రవిచంద్రన్ అప్రమత్తమై అక్కడి నుంచి తప్పించుకుని స్థానికుల సహాయంతో కుంభకోణం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఉమారాణి, జ్ఞానశేఖరన్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ప్రాథమిక విచారణలో మూడు నెలల క్రితమే టీలో విషం కలిపి రవిచంద్రన్‌ను హత్య చేయడానికి ప్రయత్నించినట్లు వెల్లడైంది. ఆ ఘటన నుంచి తప్పించుకున్న తర్వాత రవిచంద్రన్ ఇంట్లో తయారైన ఆహారం తీసుకోవడం మానేసినట్లు పోలీసులు తెలిపారు. తాజా ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపింది. అనంతరం వారిని తంజావూరు జైలుకు తరలించారు. ఈ ఘటన తమిళనాడులో తీవ్ర సంచలనం రేపింది. కుటుంబ విభేదాలు, ఆర్థిక ఒత్తిళ్లు ఎంతటి దారుణాలకు దారితీస్తాయో ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది. అయితే, దర్యాప్తు కొనసాగుతున్నందున అన్ని ఆరోపణలు కోర్టులో రుజువుకావాల్సి ఉంది.



# డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డిపై అక్రమాస్తుల కేసు నమోదు ఏసీబీ సోదాల్లో భారీ ఆస్తుల వెలికితీత







**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్) జూలై 2**

తెలంగాణ పోలీసు కంప్యూటర్ సర్వీసెస్ (రాజా)లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా విధులు నిర్వహిస్తున్న సంకిరెడ్డి భీమ్ రెడ్డిపై తెలిసిన ఆదాయ వనరులకు మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అక్రమాస్తుల కేసు నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టం,1988 (2018 సవరణ)లోని సెక్షన్ 13(1)(బి),13(2) కింద కేసు నమోదు చేసి 2026 జూలై 2న హైదరాబాద్‌లోని ఆయన నివాసంతో పాటు బంధువులు,స్నేహితులు, బినామీలు మరియు ఇతర అనుబంధ వ్యక్తులకు చెందిన మొత్తం 16 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

**సోదాల్లో లభించిన పత్రాల ప్రకారం గుర్తించిన ఆస్తులు:**

1. హైదరాబాద్ ఇబ్రహీంబాగ్‌లోని వెస్సెల్లా మెడోస్‌లో ఒక విల్లా.
2. టెలికాం నగర్‌లో +ం2ంపెంట్ హౌస్‌తో కూడిన నివాస గృహం.
3. టెలికాం నగర్‌లోని సాయి ప్రభా రెసిడెన్సీలో ఒక ఫ్లాట్.
4. గచ్చిబౌలిలోని క్రాంతి సియోన్ అపార్ట్‌మెంట్స్‌లో ఒక ఫ్లాట్.
5. మణికొండ లాంకోహిల్స్ రోడ్డులో 500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న +ం5 వాణిజ్య సముదాయంలో వాటా.
6. మణికొండ మర్రిచెట్టు జంక్షన్ సమీపంలో 3,000 చదరపు అడుగుల వాణిజ్య స్థలం.
7. తెల్లాపూర్ అభినంద రెసిడెన్సీలో రెండు నివాస ఫ్లాట్లు.
8. ప్రగతి రిసార్ట్స్ ప్రాంతంలో 500 చదరపు గజాల ఖాళీ స్థలం.
9. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి.
10. కర్ణాటకలో 6 ఎకరాల వ్యవసాయ భూమి.
11. కర్ణాటకలో మరో 38 ఎకరాల వ్యవసాయ భూమి.
12. బెంగళూరులోని దేవనహల్లిలో ఒక ఎకరం భూమి.
13. నాగోల్ కామినేని ఆసుపత్రి సమీపంలో 200 చదరపు గజాల ఖాళీ స్థలం.
14. జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 చదరపు గజాల ఖాళీ స్థలం.
15. పటాన్‌చెరు ప్రాంతంలో ఆస్తికి సంబంధించిన పత్రాలు.
16. పటాన్‌చెరులో 200 చదరపు గజాల ఖాళీ స్థలం.
17. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 చదరపు గజాల భూమి.
18. మోమిన్‌పేట్‌లో 2 ఎకరాల వ్యవసాయ భూమి.
19. మెస్సర్స్ శ్రీ రాఘవేంద్ర రాక్ సాండ్ మినరల్స్ సంస్థలో రూ.75 లక్షల పెట్టుబడి.
20. సీసీ కుంట మండలం ముచింతల గ్రామంలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి.

అదనంగా సోదాల్లో డీఎస్పీ నివాసంలో సుమారు రూ.3.60 లక్షల నగదు, బినామీ నివాసంలో రూ.40 లక్షల నగదు, దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, అలాగే సుమారు రూ.19.91 లక్షల బ్యాంకు నిల్వలు గుర్తించినట్లు ఏసీబీ వెల్లడించింది. పత్రాల్లో నమోదైన విలువ కంటే స్థిరాస్తుల మార్కెట్ విలువ అనేక రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాలు, నగదు, ఆభరణాలు, బ్యాంకు వివరాల ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. విచారణ అనంతరం ఆస్తుల అసలు విలువ, చట్టబద్ధతపై పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కేసులో ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుండగా, ఆరోపణలపై సంబంధిత అధికారికి చట్టపరమైన సమాధానం చెప్పుకునే అవకాశం ఉంది. తుది నిర్ధారణ న్యాయ ప్రక్రియ అనంతరం జరుగుతుంది.

# ఆంధ్రప్రదేశ్ వేదికగా అమలులోకి వచ్చిన వీబీ జీ రాం జీ

**తొలి కార్యక్రమంగా ఫారం పాండ్ కి శంకుస్థాపన**

అమరావతి: వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ చట్టం ఆంధ్రప్రదేశ్ వేదికగా జాతీయ స్థాయిలో అమలులోకి వచ్చింది. తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని ముక్కావారిపల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఫారం పాండ్ కు శు ంకుస్థాపన చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వీబీ జీ రాం జీ చట్టంలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ప్రజల అభివృద్ధితోపాటు రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని తెలిసేలా ఈ పంట కుంట తవ్వకం పనులకు శ్రీకారం చుట్టారు.

# ఐనవోలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మోహన్ గౌడ్

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**



ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు నకరకంటి మోహన్ గౌడ్ గురువారం నియమించారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి,వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ,మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# ప్రభుత్వ లెక్చరర్ కిడ్నాప్.. అక్రమ నిర్బంధం.. కేసు నమోదు

**హన్మకొండ, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో ఓ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్‌ను బహిరంగంగా అడ్డగించి అపహరించి, అనంతరం అక్రమంగా నిర్బంధించి దాడి చేయడంతో పాటు ఖాళీ బాండ్ పేపర్‌పై బలవంతంగా సంతకం చేయించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేయూ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రగట్టుగుట్టకు చెందిన బండారి సదానందం (49) ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య పుల్ల అనిత హరీష్ అకాడమీ డైరెక్టర్‌గా ఉన్నారు. గతంలో తన స్నేహితులు సునీల్ రెడ్డి, హరీష్ రెడ్డితో కలిసి అకాడమీ నిర్వహించగా, 2017లో ఆ సంస్థను కొనుగోలు చేసి తన భార్య పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. అకాడమీ లాభాల్లో వాటా ఇవ్వాలని, తన ఇంటిని కూడా తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని సునీల్ రెడ్డి ఒత్తిడి తెచ్చాడని, అలా చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు సదానందం ఆరోపించారు. ఈ నెల 30వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు కాలేజీకి కారులో వెళ్తుండగా ఎర్రగట్టుగుట్టలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల సమీపంలో పింగిలి ప్రదీప్ రెడ్డి, సునీల్ రెడ్డి మరియు వారి అనుచరులు కారును అడ్డగించి తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం బలవంతంగా శనిగారం గ్రామంలోని ఓ ఇంటికి తీసుకెళ్లి అక్రమంగా నిర్బంధించి కర్రలతో కొట్టడంతో పాటు ఖాళీ బాండ్ పేపర్‌పై సంతకం చేయించి, బంగారు ఉంగరాన్ని తీసుకున్నారని బాధితుడు తెలిపాడు. అనంతరం కేయూ క్రాస్ రోడ్స్ వద్ద దింపి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేయూ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 333/2026గా బీఎన్ఎస్ సెక్షన్లు 137(2), 127(8), 308(5), 140(3), 74, 118(1), 351(2) తో/ష 3(5) కింద కేసు నమోదు చేసినట్లు కేయూ సీఐ సుంకరి రవి కుమార్ తెలిపారు. నిందితులను అరెస్టు చేసేందుకు రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. కేసులో పాల్గొన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# బాధితుల గౌరవం, గోప్యతకు అత్యంత ప్రాధాన్యం: వరంగల్ సీపీ ఎన్. శ్వేత

**భరోసా కేంద్రాల సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి**

**లైంగిక దాడుల బాధితులకు సత్వర న్యాయం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన**

**వరంగల్, 2 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**






లైంగిక దాడులకు గురైన మహిళలు, చిన్నారులకు చట్టబద్ధమైన రక్షణతో పాటు వైద్య, న్యాయ, మానసిక పరామర్శ, పునరావాస సేవలను సకాలంలో అందించడంలో భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, జనగామ జిల్లాలకు సేవలందిస్తున్న భరోసా కేంద్రం పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, లైంగిక దాడుల బాధితుల గౌరవం, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి కేసును సున్నితంగా విచారిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కేసు నమోదు నుంచి దర్యాప్తు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, పునరావాసం వరకు ప్రతి దశలో జాప్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో నిర్దేశిత గడువులోనే దర్యాప్తు పూర్తి చేసి, కోర్టులో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు అవసరమైన వైద్య సేవలు, మానసిక పరామర్శ, న్యాయ సహాయం ఒకే వేదికపై అందేలా భరోసా కేంద్రం ద్వారా సమగ్ర సేవలు కొనసాగించాలని సీపీ ఎన్. శ్వేత పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో క్రైమ్స్ డీసీపీ, అడిషనల్ డీసీపీ బాలస్వామి, భరోసా కేంద్రం ఇన్‌స్పెక్టర్ సువర్ణతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**ప్రత్యేక తనిఖీల్లో 20 వాహనాలు సీజ్**
**మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చనున్న పోలీసులు**



**హన్మకొండ,2 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండ నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏసీపీ టి. సత్యనారాయణ ఆధ్వర్యంలో హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై సంచరిస్తున్న 20 వాహనాలను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నెంబర్ ప్లేట్ లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం మోటారు వాహనాల చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంలో భాగంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు ఇకపై కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వాహనాలను గుర్తించిన వెంటనే వాటిని సీజ్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుని గౌరవ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తామని హెచ్చరించారు. నగరంలోని వాహనదారులందరూ తమ వాహనాలకు నిబంధనలకు అనుగుణమైన నెంబర్ ప్లేట్లను తప్పనిసరిగా అమర్చుకోవాలని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

**చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై రాజీ లేదు: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద స్పష్టం చేశారు. గురువారం ఖిలా వరంగల్ మండలంలోని ఉరుసు, కరీమాబాద్ ప్రాంతాల్లో ఉన్న పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్‌లో సీడీపీఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల హాజరు, మౌలిక సదుపాయాలపై సమీక్షించిన కలెక్టర్, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు నేరుగా కేంద్రాలను సందర్శించారు. తనిఖీల సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కింద నిల్వ ఉంచిన బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి స్టాక్ రిజిస్టర్‌తో సరిపోల్చారు. వంటగది, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పిల్లలు ఆడుకునే ప్రాంగణం, కేంద్రం పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన కలెక్టర్ వారికి పాఠాలు అడిగి తెలుసుకోవడంతో పాటు ఆటపాటల్లో పాల్గొన్నారు. పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యతపై వారినే ప్రశ్నించి వివరాలు సేకరించారు. చిన్నారుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిరోజూ పరిమిత సమయం పాటు విద్యా సంబంధిత ఆడియో--విజువల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, మిగిలిన సమయంలో బహుముఖ విద్యా కార్యకలాపాలు నిర్వహించాలని సీడీపీఓలకు సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో మాట్లాడిన కలెక్టర్ రోజువారీ భోజన ఏర్పాట్లు, ఆహార పదార్థాల నిల్వ, మెనూ అమలు, పిల్లల హాజరు తదితర అంశాలపై ఆరా తీశారు. కేంద్రాలు, వాటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నారులకు అంటువ్యాధులు సోకకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటగది, భోజన ప్రదేశం పరిశుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు నిల్వ ఆహారం కాకుండా తాజా, వేడి, పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం గుడ్లు, పాలు, కూరగాయలు తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పిల్లల ఆరోగ్యం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దు. అంగన్‌వాడీ సిబ్బంది అమ్మ తర్వాత అమ్మలాంటి బాధ్యతతో పని చేయాలి. మీరు చూపే ప్రేమ, శ్రద్ధ ఆ చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది" అని సూచించారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, సీడీపీఓలు క్రమం తప్పకుండా కేంద్రాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి రాజమణి, సంబంధిత సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ వీసాలతో మస్కట్‌కు వెళ్లే ప్రయత్నం

**శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 20మంది మహిళల అరెస్ట్**

హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 20 మంది మహిళా ప్రయాణికులను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. మస్కట్‌కు వెళ్లేందుకు వచ్చిన వీరి వద్ద నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గురువారం 20 మంది మహిళలు ఎయిర్‌పోర్టుకు వచ్చారు. వీరంతా ఒమాన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మస్కట్ వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ 20 మంది మహిళలను ఎయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ అధికారులు చెకింగ్ చేశారు. దీంతో అసలు విషయం బయటపడింది. మహిళల దగ్గర నకిలీ వీసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే 20 మందిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని ఎయిర్‌పోర్ట్ ఔట్‌పోస్ట్ పోలీసులకు అప్పగించారు. దీంతో 20 మంది మహిళా ప్రయాణికులను ఔట్‌పోస్ట్ పోలీసులు విచారిస్తున్నారు. నకిలీ వీసాలు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎవరు ఇచ్చారు అనేదానిపై ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# జీవో నెం.17ను తక్షణమే రద్దు చేయాలి







**డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి పాల్గొన్న డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.17, డిస్ట్రిక్ట్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ (డీపీసీ) రద్దు తదితర అంశాలపై తీవ్ర విమర్శలు చేశారు. డీపీసీని ఏ కారణంతో రద్దు చేశారని, దానిలో అవకతవకలు జరిగాయని ఎవరైనా ఫిర్యాదు చేశారా అని ఆయన ప్రశ్నించారు. రాత్రికి రాత్రే జీవో నెం.17ను ఎందుకు తీసుకువచ్చారని నిలదీశారు. జీవో నెం.17 కేవలం సోషల్ వెల్ఫేర్ శాఖకే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, సాధారణ పాఠశాలలు సహా అనేక ప్రభుత్వ విద్యా శాఖలకు వర్తిస్తుందని తెలిపారు. అలాంటి కీలక నిర్ణయంపై సంబంధిత శాఖల మంత్రుల ఆమోదం తీసుకున్నారా? పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ తదితర మంత్రులు నోట్ ఫైల్‌పై సంతకాలు చేశారా? అని ప్రశ్నించారు. డీపీసీ విధానాన్ని రద్దు చేసి సింగిల్ విండో విధానాన్ని తీసుకువచ్చి, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ పేరుతో ఒకే కేంద్రం ద్వారా కమీషన్లు పొందేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించి కిరాణా సరుకుల సరఫరాను కేవలం ఇద్దరు లేదా ముగ్గురు సంస్థలకే అప్పగించారని కూడా ఆయన ఆరోపించారు. "మన ఇండస్ట్రీ" పేరుతో ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి షూ టెండర్ కోసం దరఖాస్తు చేస్తే రూ.300 కోట్ల టర్నోవర్ నిబంధన విధించారని, అలాంటి భారీ టర్నోవర్ ఉన్న సంస్థలు ఎస్సీ యువత వద్ద ఎలా ఉంటాయని ప్రశ్నించారు. టెక్స్‌టైల్ రంగంలోని సంస్థలకు లెదర్ టెండర్లు, లెదర్ రంగంలోని సంస్థలకు స్టేషనరీ టెండర్లు ఎలా కేటాయించారని కూడా ప్రశ్నించారు. నిరంజన్ కుమార్ జైన్, రమేష్ జైన్, జయధీర్ రెడ్డి వంటి వ్యక్తులకు టెండర్లు ఎలా వచ్చాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సెక్యూరిటీ డిపాజిట్, ఈఎండీ మినహాయింపుల విషయంలో గత ప్రభుత్వ జీవోలను ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా టెండర్ నిబంధనలు అమలవుతున్నాయని, తెలంగాణలో మాత్రం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాలపై ఆధారాలతో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు వస్తామని ముందుగానే ప్రకటించినప్పటికీ, గన్‌పార్క్ వద్ద మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని తెలిపారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, కుంభకోణాలను బయటపెట్టడమే తమ ఉద్దేశమని, ఆధారాలతో వచ్చిన తమకు సమాధానం చెప్పకుండా ఇబ్బందులు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా ప్రజా సమస్యలపై ప్రశ్నించడం ఆపబోమని స్పష్టం చేసిన డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, జీవో నెం.17ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామ స్వరాజ్యానికి గళమెత్తిన సర్పంచులు..!







**స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలే లక్ష్యమని చైతన్య సదస్సులో తీర్మానం**
**స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం... సర్పంచుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం**
**హనుమకొండలో ఘనంగా జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు**
**గ్రామ స్వరాజ్య పరిరక్షణకు పలు కీలక తీర్మానాలు**

**హన్మకొండ జిల్లా/హసన్ పర్తి, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రామ స్వరాజ్య స్ఫూర్తిని కాపాడుతూ గ్రామపంచాయతీలను నిజమైన స్వపరిపాలన సంస్థలుగా తీర్చిదిద్దాలంటే రాజ్యాంగం కల్పించిన అధికారాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు స్థానిక సంస్థలకు ఆర్థిక, పరిపాలనా స్వయం ప్రతిపత్తి కల్పించాలని సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే విధానాలను విరమించి గ్రామపంచాయతీలకు పూర్తి అధికారాలు, తగిన నిధులు, పరిపాలనా స్వేచ్ఛ కల్పించినప్పుడే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు గురువారం హనుమకొండ మండలం భీమారం గ్రామంలోని జగతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సర్పంచులు, సర్పంచ్ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామపంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, అధికారాల వికేంద్రీకరణ, నిధుల కొరత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయతీలే పునాది అని అన్నారు. అయితే స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, తగిన నిధులు విడుదల కాకపోవడం, సిబ్బంది కొరత, పరిపాలనా పరిమితులు వంటి కారణాలతో సర్పంచులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన వికేంద్రీకరణ స్ఫూర్తిని నిలబెట్టాలంటే ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు 29 శాఖల అధికారాలను బదలాయించాలని, స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్లా రాకేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో గ్రామపంచాయతీల ఆర్థిక పరిస్థితి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు నిధుల కొరత, సర్పంచుల పరిపాలనా అధికారాల విస్తరణ, గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే మార్గాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందాలంటే స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. సర్పంచులు తమ పదవీకాలంలో ఎదుర్కొంటున్న పరిపాలనా, ఆర్థిక, చట్టపరమైన ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి చేయాలన్న సంకల్పం ఉన్నప్పటికీ అధికారాలు, నిధులు, సిబ్బంది లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలను బలహీనపరిచే విధానాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని, స్థానిక సంస్థలకు పూర్తి స్థాయి స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సదస్సులో పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణలను పూర్తిస్థాయిలో అమలు చేయడం, గ్రామపంచాయతీలకు 29 శాఖల అధికారాలను వెంటనే బదలాయించడం, రాష్ట్ర బడ్జెట్‌లో స్థానిక సంస్థలకు కేరళ నమూనాలో 40 శాతం నిధులు కేటాయించడం, మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, ఉపసర్పంచుల చెక్ పవర్‌ను రద్దు చేయడం, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించడం, సర్పంచులకు నెలకు రూ.30 వేల గౌరవ వేతనం అందించడం, 2018 పంచాయతీరాజ్ చట్టంలో సమగ్ర సవరణలు చేపట్టడం, ఎంపీటీసీ--జడ్పీటీసీ వ్యవస్థపై పునర్విమర్శ చేయడం, పదవీకాలంలో సర్పంచ్ మరణిస్తే కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, పదవిలో ఉన్న సర్పంచులకు హెల్త్ కార్డులు అందించడం, పదవీ విరమణ అనంతరం నెలకు రూ.15 వేల ప్రభుత్వ పెన్షన్ మంజూరు చేయడం వంటి డిమాండ్లతో తీర్మానాలు చేశారు. గ్రామ స్వరాజ్య పరిరక్షణ, స్థానిక సంస్థల హక్కుల సాధన కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రస్థాయిలో ఐక్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు డి. రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నాకిర్త రాజు, ఉపాధ్యక్షులు పెద్దపోయిన రవీందర్ యాదవ్, బొక్క హరీష్, కార్యనిర్వాహక కార్యదర్శి పోలిపాక శ్రీనివాస్, కార్యదర్శి బొంత రమేష్, కోశాధికారి మందపల్లి మిరియాల ప్రసాద్‌తో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

**శ్రీనగర్,జూలై2(జై భీమ్ న్యూస్) :**

హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకుముందు, జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్గూన్ శుక్లా, రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హమీద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్. ఈ పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపాయాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ , ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, ÷ూఆఖీఈ, ÷ర్ అండ్ ఎమ్జ్గ÷స్సీ సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# భావోద్వేగ వీడ్కోలు.. వరంగల్ పోలీసులతో అనుబంధం చిరస్మరణీయం: పూర్వ సీపీ సన్ ప్రీత్ సింగ్







### ఆర్డ్ రిజర్వ్ పోలీసుల ఘన సన్మానం.. ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా వీడ్కోలు

**వరంగల్, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సుమారు 15 నెలల పాటు సేవలందించిన పూర్వ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్‌కు గురువారం పోలీసు అధికారులు, సిబ్బంది అత్యంత ఘనంగా, భావోద్వేగ వాతావరణంలో వీడ్కోలు పలికారు. ఇటీవల ఆయన సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ కావడంతో, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం ఆత్మీయతకు, పోలీసు కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది సన్ ప్రీత్ సింగ్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఆయనను నిలబెట్టి, పోలీసు అధికారులు స్వయంగా తాళ్లతో ఆ వాహనాన్ని లాగుతూ తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై చప్పట్లతో, అభినందనలతో ఆయనకు వీడ్కోలు పలకడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ అరుదైన దృశ్యాలు అక్కడి వారిని భావోద్వేగానికి గురిచేశాయి. ఈ సందర్భంగా సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసిన ప్రతి రోజు తనకు ఒక మధుర జ్ఞాపకమని అన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన కాలంలో అధికారులు, సిబ్బంది చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సమన్వయం తనను ఎంతో ఆకట్టుకున్నాయని చెప్పారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అందించిన సహకారం వల్లే ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయగలిగామని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజలు, అధికారులు, పోలీసు సిబ్బంది చూపిన ప్రేమ, గౌరవం, ఆప్యాయతలను జీవితాంతం మరువలేనని ఆయన భావోద్వేగంగా చెప్పారు. తాను ఎక్కడ పనిచేసినా వరంగల్‌తో ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని, వరంగల్ పోలీసులు తమతో కలిసి పనిచేసిన అధికారులను గుండెల్లో నిలుపుకుంటారని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ రాష్ట్రంలోనే ఆదర్శ కమిషనరేట్‌గా మరింత పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కొత్త ప్రమాణాలు నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు ధార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాలస్వామి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు (ఆర్.ఐలు), వివిధ విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సన్ ప్రీత్ సింగ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

# అన్నా-అక్క మెంటర్‌షిప్ టీచింగ్ ఇంటర్న్‌షిప్








### పారంభించిన పింగిళి కళాశాల విద్యార్థినులు
### 19 ప్రభుత్వ పాఠశాలల్లో 462 మంది విద్యార్థినుల సేవలు
### ఏఐ, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పించనున్న ఇంటర్న్స్

**హన్మకొండ, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్నా--అక్క మెంటర్‌షిప్ -- కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ టీచింగ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలల్లో టీచింగ్ ఇంటర్న్‌షిప్‌ను ప్రారంభించారు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న మొత్తం 462 మంది విద్యార్థినులు హనుమకొండ జిల్లాలోని 19 ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించబడ్డారు. వారు పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఎఐ), డిజిటల్ అక్షరాస్యత, సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ లెర్నింగ్ వంటి ఆధునిక అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో డిజిటల్ పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు, కళాశాల విద్యార్థినుల్లో బోధనా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవాభావం మరింత అభివృద్ధి చెందుతాయని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, విద్యార్థినులు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల నోడల్ అధికారులు డా. బి. మాధవి, డా. బి. స్వర్ణలత, డా. పి. రాజిరెడ్డి సమన్వయం చేస్తున్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రేమ వివాహంపై కక్షతో హత్యాయత్నం.. ఇంటికి నిప్పు





### పెంబర్తి ఘటనలో ఇద్దరు నిందితుల అరెస్ట్
### దొంగ బైక్, మారణాయుధాలు స్వాధీనం

**హసన్ పర్తి, 2 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

ప్రేమ వివాహం చేసుకున్న యువజంటపై కక్ష పెంచుకుని కత్తులతో దాడికి యత్నించి, అనంతరం వారి ఇంటికి నిప్పంటించిన సంచలన కేసును హసన్‌పర్తి పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం, పెంబర్తి గ్రామానికి చెందిన సౌరమ్ విష్ణువర్ధన్, గుండ్ల సింగారం గ్రామానికి చెందిన కరిష్మాను జూన్ 24న ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ వివాహాన్ని వ్యతిరేకించిన యువతి కుటుంబ సభ్యులు, వారి అనుచరులు జూన్ 25 రాత్రి బాధితుల ఇంటి వద్దకు చేరుకుని కత్తులతో బెదిరింపులకు పాల్పడ్డారు. మరుసటి రోజు తెల్లవారుజామున ఇంటి తలుపులు, కిటికీలపై డీజిల్ పోసి నిప్పంటించారు. బాధితులు అప్రమత్తం కావడంతో ప్రాణాపాయం నుంచి బయటపడగా, ఇంట్లోని సామగ్రి దగ్ధమై సుమారు రూ.1 లక్ష మేర ఆస్తి నష్టం సంభవించింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐ డి. దేవేందర్ ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులు గాదె ఇజిక్యపాల్ (19), గుగులోతు మనోజ్ నాయక్ (18)లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. ఈ నేరానికి ఉపయోగించిన పల్సర్ మోటార్‌సైకిల్‌ను అనంతసాగర్ గ్రామంలోని ఓ కిరాణా దుకాణం వద్ద నుంచి దొంగిలించినట్లు వారు అంగీకరించారు. నిందితుల వద్ద నుంచి ఒక తల్వార్, కొబ్బరికాయలు కొట్టే కత్తి, పెద్ద కర్ర దుడ్డు, ఒక రియల్‌మీ స్మార్ట్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ డి. దేవేందర్, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు వెంకట్, తిరుపతిలను ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ అభినందించారు.

# భవిష్యత్ వరంగల్‌కు బ్లూప్రింట్.. సమగ్ర నగరాభివృద్ధికి కార్యాచరణ వేగవంతం

### పార్కింగ్ హబ్‌లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కులు, ట్రాఫిక్ జంక్షన్ల అభివృద్ధిపై అధికారులకు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశాలు



**హన్మకొండ, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి, శాఖల మధ్య సమన్వయంతో వేగంగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. నగర విస్తరణ, పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్య, రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ టి. వెంకన్నతో కలిసి మున్సిపల్, టౌన్ ప్లానింగ్, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా), టీజీఎస్ఆర్టీసీ, విద్యుత్ శాఖల అధికారులతో నగరాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో నగరంలోని వాహనాల పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పార్కుల అభివృద్ధి, భవిష్యత్ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల కోసం అనువైన స్థలాల గుర్తింపు, ప్రధాన ట్రాఫిక్ జంక్షన్ల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ మెరుగుదల, నగర మౌలిక సదుపాయాల విస్తరణ తదితర అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధి అనేది ప్రస్తుత అవసరాలకే పరిమితం కాకుండా రాబోయే దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా ఉండాలని అన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జంక్షన్ల అభివృద్ధి, పార్కింగ్ సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించే పార్కులను మరింత అభివృద్ధి చేయాలని, భవిష్యత్ విద్యుత్ వాహనాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో నగరాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై పట్టణ ప్రణాళిక నిపుణుడు లక్ష్మీపతితో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, ఆయన సూచనలు, సలహాలను స్వీకరించారు. ఆధునిక నగర ప్రణాళికలు, రవాణా నిర్వహణ, మౌలిక సదుపాయాల విస్తరణకు సంబంధించిన అంశాలపై నిపుణుల సూచనలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, కుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్‌రావు, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భవానీ ప్రసాద్, విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ సాంబరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త నాయకత్వం

### మండల, డివిజన్ అధ్యక్షుల నియామకం
### పార్టీ బలోపేతానికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపు



**హన్మకొండ, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పలు మండలాలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) పరిధిలోని డివిజన్లకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయడం, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పెసరు రమేష్, వేలేర్ మండల అధ్యక్షుడిగా మురావత్ లక్ష్మణ్‌ను నియమించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆర్. అశోక్, ఐనవోలు మండల అధ్యక్షుడిగా ఎన్. మోహన్ గౌడ్‌కు బాధ్యతలు అప్పగించారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లకు డివిజన్-1కు చిర్ర రాము గౌడ్, డివిజన్-2కు పుట్ట తిరుపతి, డివిజన్-44కు జక్కుల సదానందం, డివిజన్-45కు కర్ర హరీష్ రెడ్డి, డివిజన్-46కు వస్కుల శ్రీనివాస్, డివిజన్-55కు గడ్డం అరుణ్, డివిజన్-56కు కొంక హరిబాబు, డివిజన్-64కు దువ్వ శ్రీకాంత్, డివిజన్-65కు నందునూరి సునీల్, డివిజన్-66కు గొర్రె కిరణ్‌లను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా నియమితులైన అధ్యక్షులందరూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్త, ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# చట్టాలపై అవగాహనే మహిళలు, చిన్నారుల రక్షణకు శ్రీరామరక్ష

**'ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్'**
**పుస్తకావిష్కరణలో జిల్లా జడ్జి శివరామ్ ప్రసాద్**

**సూర్యాపేట, 2 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడం నేటి కాలంలో అత్యంత అవసరమని సూర్యాపేట మొదటి అదనపు జిల్లా జడ్జి శివరామ్ ప్రసాద్ పేర్కొన్నారు. చట్టాలపై ప్రజలకు సరైన అవగాహన ఉంటే మహిళలు, చిన్నారులపై జరుగుతున్న వేధింపులు, అన్యాయాలు, దౌర్జన్యాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన అన్నారు. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ (టి.ఎన్.సీ.ఆర్.సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ జాతీయ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్, జాతీయ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ జిల్లా జడ్జి శివరామ్ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి "ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ యాక్ట్" పుస్తకాన్ని ఆవిష్కరింపజేశారు. అనంతరం మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు, సామాజిక బాధ్యతలపై నిర్వహించిన సమావేశంలో పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారుల రక్షణ కోసం దేశంలో పలు చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ వాటిపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు చట్టాలపై అవగాహన పెంపొందించి సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. బాధితులు భయపడకుండా చట్టపరమైన రక్షణ పొందేందుకు ముందుకు రావాలని, ప్రతి పౌరుడు చట్టాలను తెలుసుకుని వాటిని సద్వినియోగం




చేసుకోవాలని పిలుపునిచ్చారు. టి.ఎన్.సీ.ఆర్.సీ జాతీయ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, వినియోగదారుల హక్కుల పరిరక్షణతో పాటు మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణ అంశాలను కూడా సంస్థ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందన్నారు. చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా బాధితులకు న్యాయం చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. జాతీయ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామపంచాయతీలు, మహిళా సంఘాలు, యువజన సంఘాల సహకారంతో అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి చట్టాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.సీ.ఆర్.సీ సూర్యాపేట జిల్లా చైర్మన్ పొదిల రోజశ్రీ, జిల్లా ఉపాధ్యక్షురాలు డా. లక్ష్మీ ప్రసన్న, జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, సభ్యులు పల్లేటి సైదులు, గద్దల సైదులు, మచ్చ సతీష్, ఆరే విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణలో సమాజంలోని ప్రతి వర్గం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా జడ్జి శివరామ్ ప్రసాద్‌ను టి.ఎన్.సీ.ఆర్.సీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మహిళలు, చిన్నారుల భద్రత, హక్కుల పరిరక్షణ, చట్టాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు టి.ఎన్.సీ.ఆర్.సీ చేపడుతున్న కార్యక్రమాలను సభలో పాల్గొన్నవారు అభినందించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలను ప్రజలకు చేరువ చేయడంలో ఈ కార్యక్రమం మరో ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## నిరుద్యోగుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

**30 లక్షల మంది నిరుద్యోగులు ప్రభుత్వాన్ని గెలిపించారు**
**రాష్ట్ర హోంశాఖ మంత్రిగా బాధ్యత మరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**
**నిరుద్యోగుల ఆంక్షలు నెరవేర్చకపోతే సహించేది లేదు**
**నిరుద్యోగుల పక్షాన నిరంతర పోరాటాలు చేయడానికి వెనుకాడబోము**
**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**







**హన్మకొండ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :**

పోలీస్ శాఖలో 20 వేయిల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని పోలీస్ కమిషనర్ ఆఫీస్ నుండి హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ తీసి ధర్నా చేయడం జరిగింది అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో 5వేయిల ఉద్యోగాలు కాకుండా 20 వేయిల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని మంద నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా కానిస్టేబుల్ అభ్యర్థులకు 36 సంవత్సరాలు ఎస్పైకి వయోపరిమితి 38 సంవత్సరాలు ఇవ్వాలని అన్నారు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మంద నరేష్ విమర్శించారు నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తే ఊరుకొనేది లేదని మంద నరేష్ హెచ్చరించారు హైదరాబాద్లో పోలీస్ అభ్యర్థులకు 20వేయిల పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న నిరుద్యోగుల మీద ప్రభుత్వంకేసులు పెట్టడం సిగ్గు చేటని మంద నరేష్ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పైన తప్పుగా మాట్లాడటాన్ని ఏబిఎస్ఎఫ్ పక్షాన కండిస్తున్నామానినరేష్ అన్నారు సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పోలీస్ అభ్యర్థులకు 20వేయిల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నీ విడుదల చేయకపోతే జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రుల ఇల్లులు ముట్టడిస్తామని మంద నరేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ నాయకులు భరత్ రణధీర్ వేణు సూర్య పవన్ శ్రీనువాస్ రందీర్ ప్రణయ్ పవన్ కార్తీక్ వేణు సాయి కిరణ్ వెంకటేష్ సూర్య భిక్షపతి నవ్య ప్రసన్న కళ్యాణి భాగ్య హిమ బిందు పోలీస్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు

## పదవీవిరమణ వయసు 62 ఏళ్లకు పెంపు

**కేబినేట్ నిర్ణయానికి అనుగుణంగా జివో జారీ**

**అమరావతి,జూలై2(జై భీమ్ న్యూస్):**

పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగులకు సంబంధించిన పదవీ విరమణ వయసును 60 ఏళ్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గతంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా సర్కార్ గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం 2022 జనవరి 1 నుంచి రిట్రోస్పెక్టివ్‌గా అమలు కానుంది. అలాగే, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందిన అర్హులైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశం ఉంది. మళ్లీ జాబ్‌లో చేరే వరకు ఉన్న గ్యాప్ పీరియడ్‌కు జీతం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్యాప్ పీరియడ్‌ను సీనియారిటీ, ప్రమోషన్ల కోసం పరిగణనలోకి తీసుకోరని పేర్కొంది. కోర్టు ఆదేశాల మేరకు 62 ఏళ్ల వరకు పనిచేసిన ఉద్యోగులకు పూర్తి స్థాయి సర్వీస్ బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 60 ఏళ్లకు పదవీ విరమణ పొంది తిరిగి విధుల్లో చేరేందుకు ఆసక్తి లేని ఉద్యోగులకు పాత నిబంధనల ప్రకారమే రిటైర్మెంట్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు సర్వీస్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాలని సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రతి సంస్థ తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. అన్ని శాఖలు తమ పరిధిలోని పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీలకు వెంటనే ఉత్తర్వులను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

## తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**మాజీ డిజిపిలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు**
**అలాగే భారీగా భద్రత కూడా తగ్గిస్తూ ఆదేశాలు**

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్ట్‌లలో ఉన్న పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో మాజీ పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగించనున్నారు. 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచందర్రావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటి నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్ మొదలైన అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లకు బులెట్ ప్రూఫ్ వాహనాలను తీసివేశారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తీసివేసింది పోలీస్ శాఖ.పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీసు అధికారులకు ఉన్న గన్ మెన్‌ల సంఖ్య తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చాలావరకు వన్ ప్లస్ వన్ గన్ మెన్ లకే పరిమితం చేసింది. నక్సల్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదా కానుంది.

## 14 సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ

**కొత్తగా పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీల నియామకం**

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్):**

కరీంనగర్, వరంగల్, వికారాబాద్ జిల్లాల పరిధిలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా సంఘాల పాత పాలక వర్గాల స్థానంలో కొత్త పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన కమిటీల పదవీకాలం ఆరు నెలలు లేదా సహకార సంఘాల తదుపరి ఎన్నికలు జరిగే వరకూ కొనసాగుతుందని స్పష్టం చేసింది. సంఘాల పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా, వారి సేవలకు ఎక్కడా అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ తాత్కాలిక ఏర్పాట్లు చేసింది. పీఏసీఎస్‌ల పూర్తి స్థాయి పునర్వ్యవస్థీకరణ పక్రియ పూర్తయ్యే వరకు ఈ నూతన పర్సన్–ఇన్–చార్జ్ కమిటీలు బాధ్యతల్లో ఉంటాయి. ఈ సంఘాలలో గత కొంతకాలంగా చోటుచేసుకుంటున్న తీవ్ర పరిపాలనా లోపాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వ్యవసాయ రుణాల వసూళ్ల పక్రియలో తీవ్ర జాప్యం జరగడం, గడువు ముగిసినా బకాయిలు చెల్లించని డిఫాల్టర్లపై పాత కమిటీలు ఎలాంటి కఠిన చర్యలూ తీసుకోకపోవడం వంటి అంశాలపై సహకార శాఖకు నివేదికలు అందాయి. పాత పాలక వర్గాల నిర్లక్ష్యం కారణంగా సంఘాల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో పాటు సంస్థాగతంగా తీవ్ర లోపాలు తలెత్తాయని నివేదికలో తేలింది. ఈ నేపథ్యంలోనే సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి వీలుగా పాత కమిటీలను రద్దు చేస్తూ కొత్త కమిటీలను నియమించారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడిన వెంటనే ఈ 14 సంఘాల నూతన పర్సన్–ఇన్–చార్జ్ కమిటీలు బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి.

## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

**ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం**
**కెసిఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు**
**బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొన్నం ప్రతి విమర్శలు**

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్):**

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సవాల్‌తో మంత్రులు గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు. 'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం. మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

## విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టండి

**లో ఓల్టేజీ సమస్సయలు తక్షణం పరిష్కరించండి**
**అధికారులను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి**

**అమరావతి,జూలై2(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, థర్మల్ ఉత్పత్తిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ట్రాన్స్‌కో ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల జాప్యంపై కాంట్రాక్టర్లతో సమీక్షించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. జనవరి - జూన్ మధ్య థర్మల్ ఎ÷–లాంట్ల పీఎల్ఎఫ్ 80 శాతానికి పైగా నమోదు అయ్యిందని.. గత ప్రభుత్వ హయాంలో పీఎల్ఎఫ్ 45 - 50 శాతం మధ్యే ఉండేదని మంత్రి వ్యాఖ్యానించారు. థర్మల్ కేంద్రాల్లో కనీసం 15 రోజుల బొగ్గు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఏపీ జెన్‌కోను బలోపేతం చేసి స్వీయ విద్యుత్ ఉత్పత్తిని పెంచాలన్నారు. విద్యుత్ కొనుగోళ్లు తగ్గించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు బీఈఎస్ఎస్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. విద్యుత్ రంగ సేవలపై ప్రజల్లో మరింత సంతృప్తి పెరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## న్యాయమూర్తులపై పదేళ్లలో 8,630 ఫిర్యాదులు

**లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడి.. ఫిర్యాదులపై నిబంధనల ప్రకారం పరిశీలన**

**న్యూఢిల్లీ, జూలై 3 (జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా న్యాయమూర్తులపై గత పదేళ్లలో మొత్తం 8,630 ఫిర్యాదులు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. సుప్రీంకోర్టు నుంచి అందిన సమాచారాన్ని ఆధారంగా తీసుకుని ఈ వివరాలను సభలో వెల్లడించినట్లు తెలిపింది. న్యాయమూర్తులపై వచ్చే ఫిర్యాదుల్లో ప్రధానంగా తీర్పులపై అసంతృప్తి, విధుల నిర్వహణ, ప్రవర్తన తదితర అంశాలకు సంబంధించినవి ఉంటాయని పేర్కొంది. అయితే, నమోదైన ప్రతి ఫిర్యాదు వాస్తవమని భావించరాదని, వాటిని సంబంధిత నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మాత్రమే తదుపరి చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పదేళ్లలో నమోదైన ఫిర్యాదుల గణాంకాలు పరిశీలిస్తే, 2024 సంవత్సరంలో అత్యధికంగా 1,170 ఫిర్యాదులు, ఆ తర్వాత 2025లో 1,102, 2019లో 1,037, 2022లో 1,012, 2023లో 977 ఫిర్యాదులు నమోదయ్యాయి. కరోనా ప్రభావం ఉన్న 2020లో అత్యల్పంగా 518 ఫిర్యాదులు నమోదైనట్లు వెల్లడైంది.


**సంవత్సరాల వారీగా నమోదైన ఫిర్యాదులు**

2016 -- 729, 2017 -- 682, 2018 -- 717, 2019 -- 1,037, 2020 -- 518, 2021 -- 686, 2022 -- 1,012, 2023 -- 977, 2024 -- 1,170, 2025 -- 1,102, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఫిర్యాదుల పరిశీలనలో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.



# బోడుప్పల్‌లో భూపోరాటానికి దిగిన కవిత





## అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితను బోడుప్పల్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్‌లో భూ పోరాటానికి టీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బోడుప్పల్ చేరుకుని భూ పోరాటం చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో టీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటు చేసుకోవడంతో కవితతో పాటు టీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్‌లో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు, మహిళల రక్తం చిందిందని కవిత అన్నారు. బొల్లారం పీఎస్ వద్ద టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. మహిళలు, తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మాత్రమే అడిగాం తప్ప వేరే డిమాండ్లు ఏమీ అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఉద్యమకారులకు వాళ్లు ఇస్తామన్న 250 గజాల స్థలం ఇవ్వాలని మాత్రమే అడిగామని తెలిపారు. కచ్చితంగా ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అడిగితే ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసి రక్తం చిందేలా కొట్టడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను ఈ ప్రభుత్వానికి రోజూ గుర్తు చేస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు.

# బ్లాక్ మనీని వైట్‌గా మాఉస్తామని మోసం

**అమాయకులకు డబ్బు ఆశ చూపి దోపిడీ**
**పోలీసుల వేషంలో బెదరించి లూటీలు**
**సత్తుపల్లి గంగారాం డెకాయిటీ కేసును ఛేదించిన పోలీసులు**
**12 మంది నిందితుల అరెస్ట్..మరో ఇద్దరి కోసం గాలింపు**
**దోపిడీదారుల్లో ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నట్లు గుర్తింపు**

**ఖమ్మం,జూలై2(జై భీమ్ న్యూస్):**

బ్లాక్‌మనీని వైట్‌గా మారుస్తామని అమాయకులకు ఆశ చూపించి.. అనంతరం పోలీసుల వేషంలో బెదిరించి నగదు దోచుకున్న ముఠాను సత్తుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారంలో జరిగిన సంచలన డెకాయిటీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలోని సత్తుపల్లి పోలీస్ ప్రత్యేక బృందాలు ఈ కేసులో ముమ్మర దర్యాప్తు జరిపి మొత్తం 12 మంది నిందితులను అరెస్ట్ చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే ఈ దోపిడీ ముఠాలో భాగస్వాములు కావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. అరెస్టైన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా, ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఈ కేసులో 14 మంది నిందితుల్లో 12 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. నిందితుల్లో ఓ కానిస్టేబుల్, ఆర్ఎస్సై కూడా ఉన్నట్లు తెలిపారు. ఏసీపీ కథనం ప్రకారం.. గత నెల 25న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కుర్రా గంగాధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పట్టణ సీఐ టి. శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గంగారం శివారులో నిర్వహిస్తున్న తనిఖీల్లో 12 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు విషయం తెలిసింది. దర్యాప్తులో ఏలూరు జిల్లా వెంకటాపురానికి చెందిన ఈద చంటిబాబు ఈ ముఠా సూత్రధారిగా గుర్తించారు. అతడు మరో 13 మందితో కలిసి వివిధ సిమ్‌కార్డుల ద్వారా అమాయకులకు ఫోన్ చేసి, తాము రియల్ ఎస్టేట్ వ్యాపారులమని.. తమ వద్ద ఉన్న బ్లాక్‌మనీని వైట్‌మనీగా మార్చుకోవాల్సి ఉందని నమ్మించేవారు. రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ఖాతాలో జమ చేస్తామని ఆశ చూపించి బాధితులను నిర్ణయించిన ప్రాంతానికి రప్పించేవారు. బాధితులు నగదు తీసుకొచ్చిన తర్వాత డమ్మీ కరెన్సీ నింపిన బ్యాగును ఇచ్చేవారు. అదే సమయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ముఠాలోని కొందరు నిజమైన పోలీసులు.. నకిలీ పోలీసులతో అక్కడికి చేరుకుని దాడి చేసేవారు. నకిలీ కరెన్సీ వ్యాపారం చేస్తున్నారంటూ బెదిరించి బాధితుల వద్ద ఉన్న నగదును లాక్కొని పరారయ్యేవారు. ఇదే తరహాలో పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో టీజీఎస్పీ 15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముళ్లగిరి వర్ధన్, ఆర్ఎస్సై బైరా కేశవరావు ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని ఏసీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.17.60 లక్షల నగదు, మూడు కార్లు, ఓ స్కూటీ, సెల్‌ఫోన్లు, పోలీసు దుస్తులు, బేడీలు, డమ్మీ కరెన్సీ నోట్ల బండిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. కేసును ఛేదించిన సత్తుపల్లి సీఐ టి. శ్రీహరి ఆధ్వర్యంలోని పోలీసు బృందాన్ని ఏసీపీ అభినందించి రివార్డులు అందజేశారు. ప్రజలు బ్లాక్‌మనీ మార్పిడి పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్, భారీ లాభాల ఆఫర్లను నమ్మవద్దని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలపాలని ఇవ్వాలని ఏసీపీ వసుంధర యాదవ్ సూచించారు.

## బిఆర్ఎస్ గూండిగిరికి ప్రభుత్వం భయపడదు

హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్): బీఆర్ఎస్ గూండాగిరికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ బయటపెట్టారని చెప్పారు. అధికారంలోకి వస్తామనే భ్రమతో బీఆర్ఎస్ నేతలు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారు. టెండర్ విలువ కంటే ఎక్కువ అవినీతి ఎలా జరుగుతుంది? ఇలాగే ప్రవర్తిస్తే బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. ఆ పార్టీ సవాల్‌ను స్వీకరించి మంత్రులు చర్చలకు వెళ్లారు. బీఆర్ఎస్ నేతలే రాకుండా పారిపోయారు. అసెంబ్లీలో కూడా దీనిపై చర్చకు సిద్ధమే'అని పొంగులేటి అన్నారు.

# రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత

**కాంగ్రెస్, బిఆర్ఎస్ సవాళ్ల పర్వం**
**తెలంగాణ భవన్ వద్ద హరీష్ తదితరుల అరెస్ట**
**గన్‌పార్క్ వద్ద చర్చకు సిద్ధం అంటూ మంత్రుల బైఠాయింపు**

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్):**



రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లతో పాలిటిక్స్ హీటెక్కాయి. కాంగ్రెస్ పార్టీ రెండున్నరేండ్ల చెత్త పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. అవినీతి, అక్రమాలపై లెక్కలతో పక్కాగా వివరిస్తాననిస్పష్టం చేశారు. డేట్ అండ్ టైం ప్లేస్ ఏదైనా సరే.. 'వరంగల్ ప్రెస్‌క్లబ్‌లోనా? అశోక్‌నగర్‌లోనా? అసెంబ్లీలోనా? వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనా వైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని చాలెంజ్ చేశారు. కాగా, కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు గురువారం 11 గంటలకు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరిచిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఇదిలావుంటే గురుకులాల్లో టెండర్లలో అవినీతి ఆరోపణలపై చర్చల్లో ట్విస్టు చోటు చేసుకుంది. కేటీఆర్, హరీశ్ రావు గన్‌పార్క్‌కు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గురుకులాల్లో అవినీతిపై చర్చకు హరీశ్ రావు సిద్ధమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గన్‌పార్క్ బయలు దేరారు. గురుకులాలపై చర్చకు మేము ప్రెస్‌క్లబ్ రమ్మంటే మంత్రులు గన్‌పార్క్ రమ్మన్నారు. మాకు ఎలాంటి భేషజాలు లేవు. మీరు రమ్మన్నారు మేము వస్తున్నామని తెలిపారు. చర్చకు ఎక్కడికైనా మేము సిద్ధమని పేర్కొన్నారు. ఎలాంటి గొడవలు వద్దు కూర్చొని మాట్లాడుకుందామన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారికి టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. ఒకవేళ మంత్రి జూపల్లి తెలంగాణ భవన్‌కు వెళ్తే..కేటీఆర్ చర్చించేందుకు రెడీగా ఉన్నారని పేర్కొన్నారు.కాగా, గన్‌పార్క్‌కు బయలు దేరిన హరీశ్ రావును పోలీసులు అడ్డుకోవడంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముగ్గురు మంత్రులు రమ్మంటేనే మేము వెళు_న్నాం. ఎందుకు ఆపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. కావాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని చర్చలను అడ్డుకుంటుందని హరీశ్ రావు మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కారు దిగి పాదయాత్రగా వెళ్లేందుకు హరీశ్ రావు యత్నించారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆయన కిందపడిపోయారు. ఆ వెంటనే మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరీశ్‌తో పాటు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పారిపోయిందంటూ దుయ్యబట్టారు. అవినీతి జరిగింది కాబట్టే భయపడుతున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులూ చేరుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర కూర్చున్నారు. మంత్రులకు మద్దతుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గన్‌పార్క్‌కు వచ్చారు. తెలంగాణ మంత్రులు, మాజీ మంత్రుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో గన్‌పార్క్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అటు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్, తెలంగాణ భవన్ దగ్గర కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తిరుచ్చి ఉప ఎన్నికపై వీడని ఉత్కంఠ

**పోటీ నుంచి తప్పుకున్న లారెన్స్**
**నటి త్రిష పోటీ చేస్తారంటూ ప్రచారం**



**చెన్నై,జూలై2(జై భీమ్ న్యూస్):**

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతారని ప్రచారం సాగుతోంది. తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరఫున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు త్రిష గానీ, ముఖ్యమంత్రి విజయ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాలకే పరిమితమైంది. అయినప్పటికీ త్రిష రాజకీయ అరంగేట్రంపై తమిళనాట ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తలకు పూర్తి స్పష్టత రానుంది. ఇక సినిమాల విషయానికి వస్తే త్రిష ప్రస్తుతం సినిమాలతోను బిజీగా ఉంది. ఇటీవల కరుప్పు చిత్రంతో పెద్ద హిట్ కొట్టిన త్రిష ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు పలు చిత్రాలకి సైన్ చేసింది. ఈ వయస్సులోను త్రిష వరుస అవకాశాలు అందిపుచ్చుకోవడం , అలానే మంచి హిట్స్ దక్కించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

## కవిత ఉప్పల్ భూపోరాటానికి పిలుపు

**ఎక్కడిక్కడే టిఆర్ఎస్ కార్యకర్తల అరెస్ట్**

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ఎక్కడిక్కడే అరెస్టు చేసారు. టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటానికి పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోరాటం కొనసాగనుంది. ఈ మేరకు ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. అయితే, భూపోరాటానికి వెళ్తారనే సమాచారంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. దీంతో ముందస్తు అరెస్టులను ఆ పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. మరోవైపు, ఈరోజు ఉదయం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో భూపోరాటం జరిగే ప్రాంతానికి కల్వకుంట్ల కవిత చేరుకోనున్నారు. దీంతో ఆ ప్రాంతంలో మొత్తం ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## సమాధానం చెప్పలేనప్పడు సవాళ్లు ఎందుకు?

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,జులై 2(జై భీమ్ న్యూస్):**

అసత్యాలతో ప్రజలను మబ్బే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## మంత్రులకు చర్చించే దమ్ము ఉంది

**హైదరాబాద్,జూలై2(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ మంత్రులకు దమ్ము, ధైర్యం ఉందని, అందుకే వారు బహిరంగ చర్చకు ముందుకు వచ్చారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. మంత్రులు పూర్తిగా, పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గురువారం హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద ఆయన మాట్లాడారు. తప్పు చేయలేదనే నమ్మకంతోనే ప్రజల ముందుకు వచ్చి మంత్రులు చర్చకు సిద్ధమయ్యారని చెప్పారు. అలాగే హరీశ్‌రావు అండ్ కో చర్చకు రావాలని కోరితే వారు తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విమర్శలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురుకులాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు మంత్రులు ముందుకొచ్చారని దానం నాగేందర్ పేర్కొన్నారు. కాగా, గురుకులాల నిర్వహణ, అవినీతి ఆరోపణల అంశంపై రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహ్మద్ అజారుద్దీన్ బహిరంగ చర్చకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పలు అంశాలపై చర్చించడానికి రెడీ అని చెప్పారు.

## వివాహ బంధంలోకి బోనీ కపూర్ కుమార్తె.. ఈ నెల 6న బాయ్ ఫ్రెండ్ తో అన్షులా పెళ్లి

- అన్షులా కపూర్ పెళ్లి తేదీ ఖరారు
- ధృవీకరించిన బోనీ కపూర్
- అన్షులాకు డేటింగ్ యాప్‌లో పరిచయమైన స్క్రీన్‌రైటర్ రోహన్ థక్కర్
- 2025 అక్టోబర్‌లో ముంబైలో వీరి నిశ్చితార్థం
- జూన్ 21న 'మాతా కీ చౌకీ'తో ఘనంగా ప్రారంభమైన పెళ్లి వేడుకలు



బాలీవుడ్ ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుమార్తె అన్షులా కపూర్ వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టనున్నారు. ఆమె తన ప్రియుడు, స్క్రీన్‌రైటర్ రోహన్ థక్కర్‌ను పెళ్లాడబోతున్నారు. వీరి వివాహం జులై 6న జరగనున్నట్లు బోనీ కపూర్ స్వయంగా ధృవీకరించారు. రెండు కుటుంబాల సంప్రదాయాలను మిళితం చేస్తూ, అత్యంత సన్నిహితుల మధ్య ఈ వేడుకను ఒక్క రోజులోనే పూర్తి చేయనున్నారు.ఈ పెళ్లి వేడుకలు జూన్ 21న 'మాతా కీ చౌకీ'తో ఘనంగా ప్రారంభమయ్యాయి. వరుడి కుటుంబం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కపూర్ కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. అర్జున్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌తో పాటు కుటుంబ సభ్యులంతా సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలను అన్షులా, అర్జున్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.అన్షులా, రోహన్ ఒక డేటింగ్ యాప్ ద్వారా పరిచయమయ్యారు. గతేడాది జులైలో న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్క్‌లో రోహన్ ఆమెకు ప్రపోజ్ చేశారు. ఆ తర్వాత 2025 అక్టోబర్‌లో ముంబైలో వీరి నిశ్చితార్థం కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య జరిగింది.వివాహం అనంతరం సినీ పరిశ్రమకు చెందిన స్నేహితుల కోసం ప్రత్యేకంగా ఒక కాక్‌టెయిల్ పార్టీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అతిథులు 'మోడరన్ ఇండియన్' డ్రెస్ కోడ్ పాటించాలని నిర్వాహకులు కోరారు.

## రజినీకాంత్ 'జైలర్ 2' రిలీజ్ డేట్ ఫిక్స్... మరోసారి బాక్సాఫీసును షేక్ చేసేందుకు తలైవా రెడీ!

- అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్త విడుదల
- కీలక పాత్రల్లో మోహన్‌లాల్, విజయ్ సేతుపతి
- తొలి భాగానికి మించి యాక్షన్ ఉంటుందని అంచనా

సూపర్‌స్టార్ రజినీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' సినిమా విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెడుతూ, కొత్త రిలీజ్ డేట్ టీజర్‌ను కూడా విడుదల చేసింది.ఈ టీజర్‌లో విలన్ పాత్రధారి వినాయకన్.. "నన్ను చంపి ప్రశాంతంగా ఉండలేవు. నా వెనుక పెద్ద ప్రపంచం ఉంది జైలర్! ఇది చాలా పెద్ద నెట్‌వర్క్. ఎవరు, ఎప్పుడు, ఎలా వస్తారో కూడా నీకు తెలియదు. నీ జీవితం నరకంగా మారుతుంది" అని హెచ్చరించడం ఉత్కంఠ రేపుతోంది. ఆ తర్వాత రజినీకాంత్ స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం అభిమానులను ఆకట్టుకుంటోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.గతేడాది విడుదలై బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన 'జైలర్' చిత్రానికి ఇది సీక్వెల్ కావడం విశేషం. తొలి భాగం ప్రపంచవ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. దీంతో రెండో భాగంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ చిత్రంలో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, తమిళ నటుడు విజయ్ సేతుపతి కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. రమ్యకృష్ణ, మిర్ణా మీనన్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయినట్లు ఏప్రిల్‌లోనే చిత్రబృందం ప్రకటించింది. తొలి భాగానికి తన సంగీతంతో ప్రాణం పోసిన అనిరుధ్ రవిచందర్ ఈ సీక్వెల్‌కు కూడా స్వరాలు సమకూరుస్తున్నారు.





## 'లాకప్ 2'లో రామ్ కపూర్‌కు కంగనా స్ట్రాంగ్ వార్నింగ్!

ప్రముఖ రియాలిటీ షో 'లాకప్: సచ్ యా సజా' సీజన్ 2లో బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సందడి చేశారు. 'జనతా కీ ఆవాజ్' ప్రతినిధిగా ఈ షోకు వచ్చిన ఆమె, కంటెస్టెంట్‌గా ఉన్న సీనియర్ నటుడు రామ్ కపూర్ వైఖరిని తప్పుపట్టారు. వ్యక్తిత్వంలో మెరుగుదల కోరుకునే వారు తమను తాము సమర్థించుకోవడం మానుకోవాలని ఆమె హితవు పలికారు.నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారమవుతున్న ఈ షోకు ఫరా ఖాన్, రితేశ్ దేశ్‌ముఖ్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. షో ఐదో ఎపిసోడ్‌లో కంటెస్టెంట్ల ప్రవర్తనను సమీక్షించేందుకు కంగనా రనౌత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె నేరుగా రామ్ కపూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మీరు ఈ ఆటను అస్సలు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఈ జైలు వాతావరణం మీకు సరిపడదని భావిస్తే, అసలు ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అని నిలదీశారు. దీనికి రామ్ కపూర్ తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేయగా.. "మీలో మార్పు రావాలని మీరు నిజంగా కోరుకుంటే, ముందుగా మిమ్మల్ని మీరు సమర్థించుకోవడం ఆపండి" అని కంగనా స్పష్టం చేశారు.ఇదే ఎపిసోడ్‌లో అంతకుముందు హోస్ట్ ఫరా ఖాన్ కూడా రామ్ కపూర్‌కు చురకలంటించారు. సాధారణంగా వివిధ ప్రాజెక్టులలో కథానాయకుడిగా కనిపించే రామ్, ఈ షోలో మాత్రం వెనుకబడిపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. దీనిపై రామ్ కపూర్ తీవ్రంగా స్పందిస్తూ.. "అయితే నన్ను పంపించేయండి.. నేను మారను, నా ప్రవర్తన ఇలాగే ఉంటుంది" అని పేర్కొన్నారు. దీనిపై ఫరా ఖాన్ వ్యంగ్యంగా స్పందిస్తూ.. "పరిస్థితులకు అనుగుణంగా మారని వారు డైనోసార్లలా కనుమరుగైపోతారు" అని వ్యాఖ్యానించారు.మొదటి సీజన్‌కు హోస్ట్‌గా వ్యవహరించిన కంగనా, ఈసారి అతిథిగా వచ్చి కంటెస్టెంట్ల ప్రవర్తనపై స్పందించడం ఆసక్తికరంగా మారింది. ఈ ఎపిసోడ్ ప్రసారమైన తర్వాత సోషల్ మీడియాలో దీనిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది.

## విజయ్ చివరి సినిమా రిలీజ్‌కు గ్రీన్ సిగ్నల్?.. జులైలోనే 'జన నాయగన్'!

- జులైలో 'జన నాయగన్' విడుదలయ్యే అవకాశం
- సెన్సార్ క్లియరెన్స్ ఆలస్యం వల్లే విడుదల వాయిదా
- ఈ నెలలో సెన్సార్ సర్టిఫికెట్ వచ్చే అవకాశం ఉందని సమాచారం
- విడుదల తేదీపై ఇంకా అధికారిక ప్రకటన లేదు
- విజయ్ నటుడిగా చేసిన చివరి సినిమా ఇదే

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటుడిగా చేసిన చివరి చిత్రం 'జన నాయగన్' ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాను జులైలో విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విడుదల తేదీపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఈ సినిమా వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సి ఉంది. కానీ సెన్సార్ బోర్డు క్లియరెన్స్ జాప్యం కావడంతో వాయిదా పడింది. గతేడాది డిసెంబర్‌లో సెన్సార్‌కు పంపిన చిత్రాన్ని రివైజింగ్ కమిటీకి పంపారు. ప్రస్తుతం ఆ ప్రక్రియ త్వరలో పూర్తయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విజయ్‌తో పాటు బాబీ డియోల్, పూజా హెగ్డే, మమితా బైజు, ప్రకాశ్‌రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలు పోషించారు. పూర్తి స్థాయిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో 'జన నాయకన్'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

